టెన్త్, ఇంటర్ పరీక్షలకు ప్రత్యేక ఏర్పాట్లు

కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివలింగయ్య

జనగామరూరల్, ఫిబ్రవరి 17 : జిల్లాలో టెన్త్, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 28 నుంచి మార్చి 16 వరకు ఇంటర్ పరీక్షలకు 18 కేంద్రాల్లో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మొదటి సంవత్సరంలో 4361 మంది, ద్వితీయలో 4776 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారన్నారు. పదో తరగతి పరీక్షలు ఈ నెల 18 నుంచి జరుగనున్నాయి. ఇందుకు జిల్లా వ్యాప్తంగా 41 కేంద్రాల్లో 6698 మంది పరీక్షలు రాస్తారని కలెక్టర్ తెలిపార అన్నారు. ప్రతి 3 నుంచి 4 కేంద్రాలకు కలిపి ఫ్లయింగ్‌స్క్వాడ్‌ని నియమించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలన్నారు. కార్యక్రమంలో ఏసీపీ దామోదర్‌రెడ్డి, డీఐఈవో శ్రీనివా స్, డీఈవో రాము, ఎన్‌పీడీసీఎల్ ఎస్‌ఈ వేణుమాధవ్,డీపీవో రంగాచారి, అధికారులు పాల్గొన్నారు.

విద్యాలయాలు ఆధునిక దేవాలయాలు

కేయూ మాజీ వీసీ గోపాల్‌రెడ్డి

దేవరుప్పుల, ఫిబ్రవరి 17: విద్యాలయాలు ఆధునిక దేవాలయాలని, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కేయూ పూర్వ ఉపకులపతి వంగాల గోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని సింగరాజుపల్లి ఉన్నత పాఠశాలలో వంగాల వేణుగోపాల్‌రెడ్డి తల్లిదండ్రులు సుభద్రాదేవి-యాదవరెడ్డి జ్ఞాపకార్థం రూ.16లక్షలు వెచ్చించి మొదటి అంతస్తులో నిర్మించిన గ్రంథాలయం, ప్రయోగశాల భవన సముదాయాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. హెచ్ఎం కళావతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అతిథులుగా వంగాల గోపాల్‌రెడ్డి, జిల్లా విద్యాధికారి రాము, కేయూ రిటైర్ట్ ప్రొఫెసర్ గంటా రమేశ్, అంబేద్కర్ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ వంగాల సంతోష్‌రెడ్డి, సోషల్ వెల్ఫేర్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ వంగాల దయాకర్‌రెడ్డి మాట్లాడారు. దివాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్దాస్ మల్లేశ్, వైస్ ఎంపీపీ విజయ్ కుమార్‌రెడ్డి, ఎల్లప్ప, మాజీ ఉపసర్పంచ్ కొండా చిన బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 17 : జఫర్‌గఢ్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థులకు ఎస్సై మహేందర్ పరీక్షా ప్యాడ్లు, పెన్నులను అందించారు. శనివారం హెచ్ఎం గణేశ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

శ్రీశైలి బ్యూటిపార్లర్
★హన్మకొండలో శ్రీశైలి బ్యూటిపార్లర్‌లో ST మహిళలకు ఉచిత బ్యూటిషియన్ శిక్షణ ఇవ్వబడును. మొదటి 60 మందికి మాత్రమే. సంప్ర: 9989060668.
NTW-5838

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 2 వేలకు 1గజం భూమి, యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు, జీడికల్లు రామాలయ, ప్రసిద్ధ శివాలయం దగ్గర్లో, స్పాట్ రిజి. 100% వాస్తు. Cont: 9030769178.
NTW-323015

★ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్‌లో KTK-8 ఇంక్లైన్ రోడ్డుకు 450 చ.గ.ల కమర్షియల్ ప్లాట్ అమ్మబడును. ఆసక్తి గల వారు సంప్ర. సెల్ నెం. 7815846353.
NTW-00

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

ప్లాట్లు కొనబడును
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

HOUSE FOR SALE

★Prime Location, Near Water Tank, Nakkalagutta, Hanamkonda 427 Sq.yds. House for Sale, Cont: 9951635544, 8106263785.
NTW-323208

లీజుకు ఇవ్వబడును
★నర్సంపేటలోని మల్లంపల్లి మెయిన్‌రోడ్డుకు 5500 Sft. గల స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్ లీజ్‌కు ఇవ్వబడును. మాల్స్, షోరూమ్స్, ఆఫీసులకు, బ్యాంకులకు మొదలగు వాటికి లీజ్‌కు ఇవ్వబడును. పూర్తి వివరాలకు సంప్ర: 9346476574.
NTW-322986

WANTED
jobs Apply Now!
★జనగామ జిల్లా కేంద్రంలో జూనియర్, డిగ్రీ కళాశాలల్లో & శిక్షణ సంస్థలో విద్యార్థులను అడ్మిషన్స్ చేయడానికి SRO's & Student Executives కావలెను. సెల్: 9515137392, 9100646845.
NTW-5692

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

CHANGE OF NAME
★I, AKINAPELLY RAJKUMAR, S/o. SUDHAKAR AKINAPELLY (OLD NAME), R/o.H.No.1-51/2A, MARIYAPURAM, OOKAL(H), GEESUGONDA (Mdl), WARANGAL (Dist.),TS, INDIA -506330. I HAVE CHANGED MY SURNAME & NAME and MY FATHER SURNAME TO AKINEPALLY RAJUKUMAR, S/o. AKINEPALLY SUDHAKAR (NEW NAME), (AS PER AADHAR CARD) and Solemnly declare.
NTW-5691

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున

నర్మెటలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బచ్చన్నపేటలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రఘునాథపల్లిలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి

- ఉద్యమ నేత కృషితోనే తెలంగాణకు గుర్తింపు
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజు వేడుకల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు

స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాట్లాడుతున్న కడియం ఫౌండేషన్ చైర్మన్ కడియం కావ్య

దేవరుప్పులలో కేక్ కట్‌చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జనగామ, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ అధినేత, కేసీఆర్ కృషితోనే రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయని పార్టీ నాయకులు అన్నారు. కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా జనగామలో బీఆర్ఎస్ యూత్ ఫెస్టివల్ వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు సభ శనివారం సాయంత్రం జరిగింది. విజేతలకు మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రదానం చేసి బర్త్‌డే కేక్ కట్ చేశారు. వారు మాట్లాడుతూ కేసీఆర్ నిండు నూరేళ్ల ఆరోగ్యంగా ఉండాలని దేవుళ్లను వేడుకున్నారు. కష్టాలెన్నైనా ఎదిరించి గమ్యాన్ని ముద్దాడడం, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన చేయడం కేసీఆర్‌కే సాధ్యమైందన్నారు. అనతి కాలంలోనే తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలిపిన మహనేత అని కొనియాడారు. ప్రజల అభిమానం, ఆశీస్సులతో వారు మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

పల్లా యువసేన అన్నదానం

జనగామ పట్టణంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని రాజరాజేశ్వరి అనాథ ఆశ్రమంలో వృద్ధులకు పల్లా యువసేన ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. జిల్లా జనరల్ ఆస్పత్రి సహ వర్ధన్ అనాథ ఆశ్రమంలో రోగులకు పండ్లు, పాలు అందజేశారు. మరోవైపు దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు పంతులు ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ప్యాడ్లు అందించారు. ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ బాపు కేసీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో మళ్లీ సీఎం కావాలని ఆకాంక్షించారు.

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : జనగామ మండలం పెంబర్తిలో బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు చినబోయిన రేఖ నేతృత్వంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పండ్ల మొక్కలు నాటారు. రేఖ మాట్లాడుతూ కేసీఆర్ హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు.

నర్మెటలో..

నర్మెట : ఉద్యమ నేత కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను నర్మెటలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, ఎంపీటీసీ ముక్కెర యాదమ్మారామస్వామి, మాజీ సర్పంచులు రామిని శివరాజ్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జొన్నగోని సుదర్శన్ గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, చెన్నూరి సంజీవ, ఎంపీటీసీ భూక్యా జూంలాల్ నాయక్, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, కో-ఆర్డినేటర్ జొన్నగోని కిష్టయ్య గౌడ్, నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, దామెర ప్రభుదాస్, భూస యాదయ్య, మండల యూత్ అధ్యక్షుడు మల్యాల సుధీర్, ఖాతా టోని పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి కేక్ కట్ చేశారు. స్థానిక సీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, సొసైటీ చైర్మన్ పూర్ణచందర్, ఎంపీటీసీ వేణుగోపాల్, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, నాయకులు నరేందర్, ప్రతాప్‌రెడ్డి, గుర్రపు బాలరాజు, భూపాల్‌రెడ్డి, కైసర్, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సిద్ధిరాంరెడ్డి, చారి, గోవర్ధన్‌రెడ్డి, ఆజీం, వినోద్, సిద్ధులు, సందీప్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలను సమీకరించి స్వరాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత కేసీఆర్ అని కడియం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు స్టేషన్‌ఘన్‌పూర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో బెలిదె వెంకన్న, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కేసీఆర్ పాలనలోనే తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. అమలుకాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను అమలు చేయకుండా విపక్షాలపై విమర్శలు చేస్తున్నదన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వేలేరు జడ్పీటీసీ చాడ సరిత, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, లింగాలఘనపురం ఎంపీపీ చిట్ల జయశ్రీ, నాయకులు రాంబాబు, తీగల కరుణాకర్‌రావు, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, బూర్ల లతా శంకర్, శైలజా అజయ్‌రెడ్డి, నీల గట్టయ్య, జయపాల్‌రెడ్డి, మాజీ సర్పంచులు పోగుల సారంగపాణి, ఉద్దెమారి రాజుకుమార్, నగరబోయిన మణెమ్మాయాదగిరి, లకావత్ చిరంజీవి, అంబటి కిషన్ రాజు, గట్టు రమేశ్, గుర్రం ఫాతికుమార్, సట్ల సురేశ్, జీడి రమేశ్, ఒగ్గు రాజు, సెల్ కొమురయ్య, పల్లె రవి, మందరాజు, కనకం రమేశ్, కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు ఎల్మకంటి నాగరాజు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : మండల కేంద్రంలో జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు బొల్లం అజయ్ నేతృత్వంలో కేసీఆర్ బర్త్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు. రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు మారుజోడు రాంబాబు, నాయకులు తిరుపతి, నీల ఆగయ్య, నామాల బుచ్చయ్య, బంద కుమారస్వామి, సమ్మయ్య, మేకల అజయ్ పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : కేసీఆర్ బర్త్‌డే సందర్భంగా మండలంలోని ప్రభుత్వ దవాఖానలు, అనాథాశ్రమాల్లో పాలు, పండ్లు, బ్రెడ్ పంచిపెట్టారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు బొల్లంపెల్లి నాగేందర్, తీగల సిద్ధూగౌడ్, ఉప్పల మధు, బూడిద రాజయ్య, తీగల శ్రీనివాస్, కోతి రాజు, కొత్తకొండ గంగాధర్, కరుణాకర్, ఒరుగంటి రాజు, దీకొండ సాయి పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ నేతృత్వంలో ఉద్యమ నేత కేసీఆర్ బర్త్‌డే వేడుకలు నిర్వహించారు. జిల్లా నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్ కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లూరు సోమయ్య, ఏల సుందర్, వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్‌రెడ్డి, ధరావత్ రాంసింగ్, చింత రవి, కారుపోతుల భిక్షపతి, మొల్గూరి రమేశ్, జోగు సోమనర్సయ్య, వంగ అర్జున్, మైదం జోగేశ్, తిరులేశ్, మోర్‌సింగ్, గండిపల్లి యాకయ్య, మలిపెద్ది శ్రీనివాస్‌రెడ్డి, వీరాచారి, మాచర్ల బాబు, లొడంగి వెంకటేశ్వర్లు, ఆకుల మల్లయ్య, తాటిపల్లి మహేశ్, సుడిగెల హనుమంతు, మేడ విద్యాసాగర్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి రూరల్ : తెలంగాణ తొలి సీఎం, ఉద్యమ నేత కేసీఆర్ జన్మదిన వేడుకలను స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి కేక్ కట్ చేశారు. ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముస్కు రాంబాబు, ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, కల్వల భాస్కర్‌రెడ్డి, పుస్కూరి కళింగరావు, కడుదుల కరుణాకర్‌రెడ్డి, పాము శ్రీనివాస్, దొంతమల్ల గణేశ్, పాము శ్రీనివాస్, ఎండీ నాసర్, ఎడవెల్లి కృష్ణ, లకావత్ సురేశ్, వెంకట్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : తమ్మడపల్లి(ఐ)లో కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఎంపీపీ రడపాక సుదర్శన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గాదెపాక సుధాకర్ బాబు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఇదిలా ఉండగా ఆర్ఎంపీ వైద్యుడు రషీద్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులను నాయకులు పరామర్శించి రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. మాజీ సర్పంచ్ గాదెపాక అనితాసుధాకర్‌బాబు, ఉపసర్పంచ్ రవి కుమార్‌రెడ్డి, గాదెపాక రమేశ్ పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు సిందె రామోజీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధరావత్ జ్యోతి, మార్కెట్ చైర్మన్ పేరం రాము, రైతు బంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్‌రావు, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, పట్టణ అధ్యక్షుడు మసురం వెంకట నారాయణ, నాయకులు బాకీ ప్రేమ్‌కుమార్, రాగ్య నాయక్, బోయిని రమేశ్ పాల్గొన్నారు.

తరిగొప్పుల, కొడకండ్ల మండల కేంద్రాల్లోని వేడుకల్లో పాల్గొన్న నాయకులు

లింగాలఘనపురం : నెల్లుట్లలో వేడుకల్లో పాల్గొన్న నాయకులు

పెంబర్తిలో మొక్కను నాటుతున్న రేఖ

పాలకుర్తిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జఫర్‌గఢ్ : తమ్మడపల్లి(ఐ) వేడుకల్లో నాయకులు

హాస్టల్‌ను ప్రారంభించాలని ఆందోళన

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 17 : మండలంలోని శివునిపల్లి మోడల్ స్కూల్‌లో హాస్టల్‌ను ప్రారంభించాలని కోరుతూ శనివారం విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ మండల కన్వీనర్ పసునూరి సందీప్‌కుమార్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ హాస్టల్ ప్రారంభించాలని కొంతకాలంగా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా ఫలితం లేదన్నారు. దీనిపై స్పందించిన డీఈవో ఈ నెల 25వ తేదీ వరకు హాస్టల్‌ను ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. కార్యాలయంలో కేయూ జేఏసీ నాయకుడు అట్ల రాజు, గోనెల రాజు, నవీన్‌కుమార్, వినయ్, గణేశ్, ప్రణయ్, హరీశ్, పవన్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

పాలకుర్తి, ఫిబ్రవరి17: మండలంలోని గూడూరుకు చెందిన మాజీ ఉప సర్పంచ్ సంగం సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని శనివారం డాక్టర్ చుక్కరామయ్య ఫౌండేషన్ బాధ్యులు పరామర్శించి రూ.16,100 ఆర్థిక సాయం అందించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు మాచర్ల పుల్లయ్య, మంద కొమురయ్య, చిక్కుడు రాములు, లింగంపల్లి రామస్వామి, గాదె సోమయ్య, అనుముల మహేందర్ పాల్గొన్నారు.

తరిగొప్పులలో వాహనాల తనిఖీ

తరిగొప్పుల, ఫిబ్రవరి17: మండల కేంద్రంలో ఆదివారం స్థానిక ఎస్సై శ్వేత ముమ్మరంగా వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్‌తోపాటు వాహన ధ్రువీకరణ పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పాత చలాన్లుంటే వెంటనే చెల్లించాలని కోరారు. నిబంధనలు పాటించకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై పేర్కొన్నారు.

ఎస్సైని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

తరిగొప్పుల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన శ్వేతను బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ జొన్నగోని కిష్టయ్యగౌడ్, బట్టు సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూకల కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ ముక్కెర బుచ్చిరాజ్‌యాదవ్, నాయకులు ఖాసీం, కుసుంబ రవి, ముక్కెర శ్రీనివాస్, ఉట్ల మల్లారెడ్డి, బండారి మల్లయ్య, పంగ కిరణ్, పాతారబోయిన మల్లేశ్, యూత్ అధ్యక్షుడు మల్యాల సుధీర్ పాల్గొన్నారు.

సీఐ ముస్కు రాజుకు సన్మానం

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 17 : ఇటీవల సీఐగా బాధ్యతలు చేపట్టిన ముస్కు రాజును శనివారం బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, నమిలిగొండ ఎంపీటీసీ పురమాని రజాక్‌యాదవ్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి, విశ్వనాథపురం మాజీ సర్పంచ్ అనుమాల మల్లేశం పాల్గొన్నారు.

'ప్రజలకందించిన సేవలతోనే గుర్తింపు'

పాలకుర్తి రూరల్, ఫిబ్రవరి 17: ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమని, విధుల్లో ప్రజలకు అందించిన సేవలతోనే గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో అశోక్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. మండల అభివృద్ధిలో అశోక్‌కుమార్ పాత్రను ఎంపీపీ వివరించారు. అనంతరం మాజీ సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఆవుల రాములు, తహసీల్దార్ టీ వెంకటేశం, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు వీరమనేని యాకాంతారావు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్య, మాజీ సర్పంచులు నకీర్త యాకయ్య, ఇమ్మడి ప్రకాశ్, కల్వల భాస్కర్‌రెడ్డి, పుస్కూరి కళింగరావు, పుస్కూరి పార్వతి రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పోరాటంతోనే ప్రభుత్వ భూమి పరిరక్షణ

బచ్చన్నపేట, ఫిబ్రవరి 17 : ప్రజల పోరాటాల ఫలితంగానే మండలంలోని చిన్నరామన్చర్ల శివారులోని సర్వే నంబర్ 174లోని ఎనిమిది ఎకరాల 20గుంటల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి వెల్లడించారు. శనివారం గ్రామంలోని ఆ పార్టీ కార్యాలయం నుంచి స్వాధీనం చేసుకున్న భూమి వరకు ర్యాలీ నిర్వహించి గుడిసెవాసులకు స్వీట్లు పంచారు. ఉద్యమంలో పాల్గొన్న వారిని సత్కరించారు. కనకారెడ్డి మాట్లాడుతూ ప్రజల పోరాటంతోనే అసైన్డ్ భూమిని ఇన్నాళ్లు అనుభవించిన వారి నుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకుందన్నారు. ఈ పోరాటంలో 70మందికిపైగా కేసులు నమోదు చేశారని ఆయన వివరించారు. ఈ భూమిని ఇళ్లు లేని పేదలకు అందించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాపర్తి రాజు, బెల్లంకొండ వెంకటేశ్, పర్వతం నర్సింహులు, అన్నెబోయిన రాజు, అ శోక్, ఇర్రి ఆహల్య, విజేందర్, ప్రకాశ్, శేఖర్, వెంకటమల్లు, రవీందర్ రెడ్డి, ఎల్లయ్య, బాలరాము లు, మనోహర్, వెంకటమ్మ, కరుణాకర్, యాదగిరి, వెంకటయ్య, బుచ్చమ్మ, శోభ, నవనీత, రాజ మ్మ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

రఘునాథపల్లి, ఫిబ్రవరి 17: మండలంలోని కుర్చపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించి అబ్బురపర్చారు. డీఈవోగా శాతరబోయిన నగేశ్, పీఈటీగా అరవిందరెడ్డి, ఉపాధ్యాయులుగా పార్నంది రుత్విక్, గొంగళ్ల ప్రణయ్, వంగాల కావ్య, వంగాల శృతి, హారిక, పార్నంది పవిత్ర వ్యవహరించారు.

స్వయంపాలనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆర్థిక సాయం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 17 : మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన బింగి ఇందిర అనారోగ్యంతో గజ్వేల్‌లోని దవాఖానలో చికిత్స పొందుతోంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు, సామాజిక సేవా కార్యకర్త కోడూరి శివకుమార్ ఇందిరను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు.

వైభవంగా వెంకన్న వార కల్యాణం

చిల్పూరు, ఫిబ్రవరి 17 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి వార కల్యాణం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు ఉత్సవమూర్తులను అలంకరించి వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులకు కృష్ణాజిగూడేనికి చెందిన దాతలు శీలం శాంతచంద్రయ్య, శీలం మౌనికశ్యామ్, అక్షయ్ అన్నదానం చేశారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

లింగాలఘనపురం, ఫిబ్రవరి 17 : మండలంలోని నవాబుపేటకు చెందిన ఎనగందుల ఉప్పల స్వామి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబాన్ని శనివారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లంపెల్లి నాగేందర్, మాజీ సర్పంచ్ బూడిద జయరాజేశ్వర్‌గౌడ్, ఎంపీటీసీ తీగల సిద్ధూగౌడ్, బూడిద రాజు, ముత్తినేని ఉపేందర్, మల్లేశ్ పాల్గొన్నారు.

అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

బచ్చన్నపేట, ఫిబ్రవరి 17 : రాష్ట్రంలోని పురాతన ఆలయాల్లో ధూప దీప నైవేద్య పథకంలో పనిచేస్తున్న అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అర్చక సంఘం మండల అధ్యక్షులు చండీశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్చకులకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ప్రతిఒక్కరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, కొత్తగా నియమితులైన వారికి ఏడు నెలల వేతనాలు చెల్లించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20న నిర్వహించే చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆర్వపల్లి కృష్ణశర్మ, గణపురం ఆనంద్, రాజేశ్వర్, సిద్ధిరాములు, మహంకాళి సత్యనారాయణ పాల్గొన్నారు.

గడ్డం సమ్మయ్యకు ఘన సన్మానం

దేవరుప్పుల, ఫిబ్రవరి 17: చిందుయక్షగాన కళాకారుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యను స్కై ఫౌండేషన్ నిర్వాహకులు శనివారం జిల్లా కేంద్రంలో సన్మానించారు. ఫౌండేషన్ అ ధ్యక్ష, ఉపాధ్యక్షులు సంజీవ్‌కుమార్, పావని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గడ్డం సమ్మయ్యకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం అభినందనీయమన్నారు.

ట్రాక్టర్ కెనాల్‌లో పడి మహిళ మృతి

భూక్యా జయ (ఫైల్)

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 17 : ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కాల్వలో పడి మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని మాన్‌సింగ్ తండాలో జరిగినట్లు సీఐ ముస్కు రాజు తెలిపారు. మాన్‌సింగ్ తండా మాజీ సర్పంచ్ భూక్యా రాజు, భూక్యా జయ(35) దంపతులు శనివారం ట్రాక్టర్‌లో ఎరువుల బస్తాలు వేసుకుని వ్యవసాయ బావి వద్దకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి కెనాల్‌లో పడిపోవడంతో జయ తలకు తీవ్ర గాయాలై మృతి చెందింది. కాగా మృతురాలి భర్త రాజు అజాగ్రత్తగా ట్రాక్టర్ నడపడంతోనే జయ మృతి చెందిందని మృతురాలి మేనమామ భూక్యా కోభా ఆరోపించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

గోగుల కల్యాణ్ (ఫైల్)

చిల్పూరు, ఫిబ్రవరి 17 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని చిన్నపెండ్యాల సమీపంలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం కన్నాయిగూడేనికి చెందిన గోగుల కల్యాణ్(22) బైక్‌పై హైదరాబాద్ నుంచి హనుమకొండ వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో చిన్నపెండ్యాల నుంచి స్టేషన్ ఘన్‌పూర్ వైపు వస్తున్న డీసీఎంను బైక్ ఢీకొనడంతో కల్యాణ్ మృతి చెందాడు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బొల్లం వినయ్‌కుమార్ తెలిపారు.

శ్రీధర్‌స్వామి సేవలు అభినందనీయం

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 17 : ఎంపీడీవోగా మండల అభివృద్ధికి శ్రీధర్ స్వామి చేసిన సేవలు అభినందనీయమని జడ్పీటీసీ ఇల్లందుల బేబి, ఎంపీపీ రడపాక సుదర్శన్ కొనియాడారు. ఖమ్మం జిల్లాకు బదిలీపై వెళ్లిన శ్రీధర్‌స్వామికి శనివారం ఎంపీడీవో సమావేశ హాల్‌లో వీడ్కోలు సమావేశం నిర్వహించి సత్కరించారు. ఇల్లందుల బేబి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొడారి కనుకయ్య, తహసీల్దార్ ఆంజనేయులు, ఇన్‌చార్జి ఎంపీడీవో సుమన్ పాల్గొన్నారు.